కర్నాటక ప్రభుత్వం

# పసిడి తెలుగు

ప్రథమ భాష – తెలుగు

**Telugu First Language**

అభ్యాస సహిత పాఠ్య పుస్తకం

**Text Cum Work Book**

భాగం – 1

# 3

మూడవ తరగతి

**Third Standard**

పరిష్కృత ప్రతి

**(Revised)**

@KTBS NOT TO BE REPUBLISHED

**KARNATAKA TEXT BOOK SOCIETY (R.)**
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

# Preface

The Textbook Society, Karnataka has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages: seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the EVS, mathematics and 5$^{th}$ to 10$^{th}$ there are three core subjects namely mathematics, science and social science.

**NCF - 2005 has a number of special features and they are:**

- connecting knowledge to life activities
- learning to shift from rote methods
- enriching the curriculum beyond textbooks
- learning experiences for the construction of knowledge
- making examinations flexible and integrating them with classroom experiences
- caring concerns within the democratic policy of the country
- making education relevant to the present and future needs
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning
- the child is the constructor of knowledge

The new books are produced based on three fundamental approaches namely.

Constructivist approach, Spiral approach and Integrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand, they help the learner in the all round development of his/her personality; thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

NOT TO BE REPUBLISHED
@KTBS

The most important objectives of teacing language are listening, speaking, reading, writing and reference work. These skills have been given a lot of importance in all the language textbooks. Along with the inculcation of these skills, fundamental grammar, opportunities for learners to appreciate beauty and imbibe universal life values have been integrated in language textbooks. When learners master these competencies, they would stop studying textbooks for the sake of passing examinations. In order to help learners master these competencies, a number of paired and group activities, assignments and project work have been included in the textbooks. It is expected that these activities would help learner master communicative skills. Ultimately, it is expected that students master the art of learning to learn and make use of these competencies in real life.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers for helping the Textbook Society in producing these textbooks. A few works of some writers and poets have been included in these textbooks. The Textbook Society is extremely grateful to them for giving their consent for the inclusion of these pieces in the textbooks.

@KTBS
NOT TO BE REPUBLISHED

***Nagendra Kumar***
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

***Prof. G S Mudambadithaya***
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

# తొలిపలుకు

2010-2011వ విద్యా సంవత్సరం కర్నాటక ప్రభుత్వం రాష్ట్రమంతటా మూడవ తరగతి బహువర్ణ అభ్యాససహిత పాఠ్యపుస్తకాలను తెలుగు, కన్నడ, ఉర్దు, తమిళం, మరాఠి భాషలలో ప్రవేశపెడుతోంది. జాతీయ పాఠ్యప్రణాళికా చట్టం 2005లోని సూచనలకు అనుగుణంగా కర్నాటక రాష్ట్ర పాఠ్యప్రణాళిక రచనకు కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి) సంయోజకులు శ్రీ మూడంబడిత్తాయగారి ఆధ్వర్యంలో ఆయా భాషల పాఠ్యప్రణాళికలను, పాఠ్యాంశ ప్రణాళికలను సిద్ధపరచడానికి సమితులను నియమించింది.

ఎన్.సి.ఎఫ్. 2005 ప్రకారం విద్యార్థులలో స్త్రీ-పురుష తారతమ్యాన్ని, కుల మత బేధాలను నివారించే ప్రయత్నం ప్రాథమిక దశనుండే అమలు చేయడం జరిగింది. అందులోనూ ముఖ్యంగా కృత్యాల ద్వారా బోధన జరిగేలా పాఠ్యపుస్తకాన్ని రాయడం జరిగింది.

ఈ అభ్యాససహిత పాఠ్యపుస్తకం కనీస అభ్యసన స్థాయిలను అనుసరించి, పట్టిక ఆధారంగా సామర్థ్యాలను ప్రవేశపెట్టి రాయడం జరిగింది. పిల్లల్ని దృష్టిలో ఉంచుకొని రాయడమే కాకుండా ఉత్సాహకరమైన విద్యాభ్యాసానికి పునాది వేయడానికి ప్రయత్నం జరిగింది.

పిల్లలలో భాషానైపుణ్యాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖన కౌశల్యాలను పెంపొందించడానికి, కృత్యాధార పద్ధతిలో నేర్పేందుకు అనుకూలంగా రచన చేయడం జరిగింది. నైతిక విలువలు పెంపొందించేందుకు నీతికథలు చేర్చబడ్డాయి. అలాగే తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను, కళలను పరిచయం చేసే పాఠ్యాంశాలు పొందు పరచబడ్డాయి. ఇందులో అభినయ గేయాలు శిశుకేంద్రీకృతంగా విద్య అభ్యసించడానికి సహాయపడతాయి.

ఈ పాఠ్యపుస్తక రచనలో సహాయ సహకారం అందించిన పాఠ్యపుస్తక సంఘం సంయోజకులైన శ్రీ మూడంబడిత్తాయగారికి కర్నాటక పాఠ్యపుస్తక సంఘం(రి.) సహాయ నిర్దేశకులు శ్రీమతి చంద్రకళగారికి, పరిశీలకులు శ్రీ ఎస్. రాజారెడ్డిగారికి మరియు రచనా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

**డా. కె. ఆశాజ్యోతి**
అధ్యక్షులు

© KTBS NOT TO BE REPUBLISHED

# TEXT BOOK COMMITTEE

**Chairperson** : **Smt.Dr.K. Asha Jyothi**; H.O.D. of Telugu, Bengaluru University; Jnana Bharathi, Bengaluru - 08

**Members** : **Sri.G. Ravindra Reddy;** H.M, Govt-Telugu Hr.Pri. School, O.P.H. Road, Shivajinagar, Bengaluru - 01

**Smt. R.S. Usharani;** A.M, Govt. Telugu Hr. Pri. School, Murphy Town, Ulsoor, Bengaluru - 08

**Smt.V. Jyothirmayi**. A.M, Govt. Telugu Hr. Pri. School, Kamakshamma layout, Yelahanka, Bengaluru - 064

**Smt. K Rajalakshmi**. A.M, Govt. Junior College, T.B. Dam, Hosapete Taluk, Ballari Dist.

©KTBS NOT TO BE REPUBLISHED

**Scruitiniser** : **Sri.N. Raja Reddy** Principal, B.B.M.P.Jr. College, Tusker Town, Shivajinagar, Bengaluru - 051

**Artist** : **Sri V.B. Shinge;** Drawing teacher, Karnataka High school, Dharwad.

**Chief Co-ordinator** : **Prof. G. S. Mudambadithaya**; Curriculum Revision and Text Book Preparation, Karnataka Text Book Society(R.), Bengaluru -85.

**Chief Advisors** : **Sri. Nagendra Kumar,** Managing Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

: **Smt. C. Nagamani,** Deputy Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

**Programme Co-ordinator** : **Smt. Chandrakala,** A.D.P.I, Karnataka Text Book Society(R.), Bengaluru -85.

## ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರಿಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ

NOT TO BE REPUBLISHED @KTBS

ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ.

@KTBS
NOT TO BE REPUBLISHED

ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

**ಎಂ.ಪಿ. ಮಾದೇಗೌಡ**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ.)
ಬೆಂಗಳೂರು.

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣಾ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ.)
ಬೆಂಗಳೂರು.

@KTBS
NOT TO BE REPUBLISHED

# ಮುನ್ನುಡಿ

2005ನೇ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಆಧರಿಸಿ ರಚಿತವಾದ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯವಸ್ತುವಿನಂತೆ ರಚಿಸಲಾಗಿರುವ 7ನೇ ತರಗತಿ ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಗಣಿತ ಪಠ್ಯಪುಸ್ತಕವನ್ನು ರಾಜ್ಯದಲ್ಲಿ 2018–19 ನೇ ಸಾಲಿನಿಂದ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುತ್ತಿದೆ.

ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಪ್ರಕಟಿಸಿರುವ ಆಂಗ್ಲ ಮಾಧ್ಯಮದ ಗಣಿತ ಪುಸ್ತಕವನ್ನು ರಾಜ್ಯದಲ್ಲಿ ಕನ್ನಡ, ಮರಾಠಿ, ತೆಲುಗು ಮತ್ತು ತಮಿಳು ಮಾಧ್ಯಮಗಳಿಗೆ ಭಾಷಾಂತರಿಸಲಾಗಿದೆ. ಇಂಗ್ಲೀಷ್, ಹಿಂದಿ ಮತ್ತು ಉರ್ದು ಮಾಧ್ಯಮದ ಪುಸ್ತಕಗಳನ್ನು ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಯಿಂದ ನೇರವಾಗಿ ಪಡೆದು ಭಾಗ–1 ಮತ್ತು ಭಾಗ–2 ಎಂಬುದಾಗಿ ವಿಭಾಗಿಸಿ ಮುದ್ರಿಸಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗಿದೆ.

ಈ ಪುಸ್ತಕವು 2005 ರ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮದ ಎಲ್ಲಾ ವೈಶಿಷ್ಟ್ಯಗಳನ್ನು ಹೊಂದಿದೆ. 7ನೇ ತರಗತಿಯ ಗಣಿತ ಪುಸ್ತಕದಲ್ಲಿ ಅಂತರ್ಗತ ವಿಧಾನ (Integrated Approach), ರಚನಾತ್ಮಕ ವಿಧಾನ (Constructive Approach) ಹಾಗೂ ಸುರುಳಿಯಾಕಾರದ ವಿಧಾನ (Spiral Approach) ಗಳನ್ನು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಪಠ್ಯಪುಸ್ತಕದ ವಿಷಯ ಹಾಗೂ ಅಭ್ಯಾಸಗಳು ವಿದ್ಯಾರ್ಥಿಗಳನ್ನು ಚಿಂತನಾಶೀಲರನ್ನಾಗಿ ಮಾಡಿ, ಚಟುವಟಿಕೆಗಳ ಮೂಲಕ ಜ್ಞಾನ ಹಾಗೂ ಸಾಮರ್ಥ್ಯಗಳನ್ನು ಪಡೆಯುವಂತೆ ಮಾಡುವ ಪ್ರಯತ್ನ ಮಾಡಲಾಗಿದೆ. ಪಠ್ಯ ವಸ್ತುಗಳೊಂದಿಗೆ ಅತ್ಯಂತ ಅವಶ್ಯಕ ಜೀವನ ಮೌಲ್ಯಗಳನ್ನು ಅಂತರ್ಗತವಾಗಿ ಬಳಸಲಾಗಿದೆ. ಈ ಪುಸ್ತಕಗಳು ಪರೀಕ್ಷಾ ದೃಷ್ಟಿಯಿಂದ ರಚಿತವಾಗಿಲ್ಲ ಬದಲಾಗಿ ವಿದ್ಯಾರ್ಥಿಗಳ ಸರ್ವಾಂಗೀಣ ವ್ಯಕ್ತಿತ್ವ ವಿಕಸನಕ್ಕೆ ಪೂರಕವಾಗಿದೆ.

ನಿತ್ಯಜೀವನದಲ್ಲಿ ಗಣಿತವು ಎಲ್ಲಾ ಹಂತಗಳಲ್ಲೂ ಅತ್ಯಾವಶ್ಯಕವಾಗಿದೆ. ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ–2005 ರಂತೆ ಗಣಿತದ ಪರಿಕಲ್ಪನೆಗಳನ್ನು ಅರ್ಥಮಾಡಿಕೊಂಡು ಸಿದ್ಧಾಂತಗಳನ್ನು ನಿರೂಪಿಸಿ, ಪ್ರಮೇಯಗಳನ್ನು ಸಾಧಿಸಿ, ಲೆಕ್ಕಗಳನ್ನು ಬಿಡಿಸುವ ಜೊತೆಗೆ ಗಣಿತವನ್ನು ಜೀವನದ ಸಕಲ ಕ್ಷೇತ್ರಗಳಲ್ಲೂ ಬಳಸುವ ಸಾಮರ್ಥ್ಯವನ್ನು ಬೆಳೆಸಿಕೊಂಡು ಜೀವನದಲ್ಲಿ ಯಶಸ್ಸುಗಳಿಸುವಂತೆ ಮಾಡಲು ಸಹಕಾರಿ ಕಲಿಕೆಗೆ ಪೂರಕವಾಗಿದೆ.

ಪ್ರಾಚೀನ ಭಾರತದ ಶ್ರೇಷ್ಠ ಗಣಿತ ಶಾಸ್ತ್ರಜ್ಞರ ಕೊಡುಗೆಗಳನ್ನು ಸೂಕ್ತ ಸಂದರ್ಭಗಳಲ್ಲಿ ಕೊಡಲಾಗಿದೆ.

ಈ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳು ಶೈಕ್ಷಣಿಕವಾಗಿ ವೈಶಿಷ್ಟ್ಯಪೂರ್ಣವಾಗಿವೆ. ಇತರೆ ವಿಷಯಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಂತೆ

ಈ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳು ವಿದ್ಯಾರ್ಥಿಗಳಿಗೆ ಸಾಮರ್ಥ್ಯ ಹಾಗೂ ಕೌಶಲ್ಯಗಳನ್ನು ಬೆಳೆಸಿಕೊಳ್ಳಲು ಸಹಾಯ ಮಾಡುತ್ತವೆ.

ರಾಷ್ಟ್ರೀಯ ಮಟ್ಟದ ಶೈಕ್ಷಣಿಕ ಸುಧಾರಣೆಗಳನ್ನು ಗಮನದಲ್ಲಿರಿಸಿಕೊಂಡು ಕರ್ನಾಟಕ ರಾಜ್ಯದ ವಿದ್ಯಾರ್ಥಿಗಳೂ ಸಹ ರಾಷ್ಟ್ರೀಯ ಮಟ್ಟದ ಸ್ಪರ್ಧಾತ್ಮಕ ಪರೀಕ್ಷೆಗಳಲ್ಲಿ ಯಶಸ್ಸನ್ನು ಸಾಧಿಸಲು ಈ ಪುಸ್ತಕ ಸಹಕಾರಿಯಾಗಲಿ ಎಂಬುದೇ ಸಾರ್ವಜನಿಕ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯ ಪ್ರಮುಖ ಆಶಯವಾಗಿದೆ.

ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಪ್ರಕಟಿಸಿರುವ ಗಣಿತ ಪುಸ್ತಕಗಳನ್ನು ನಮ್ಮ ರಾಜ್ಯದಲ್ಲಿ ಪ್ರಥಮವಾಗಿ ಜಾರಿಗೆ ತರಲು ದಿಟ್ಟ ನಿರ್ಧಾರವನ್ನು ತೆಗೆದುಕೊಂಡು ಸಹಕರಿಸಿದ ಸರ್ಕಾರ ಮತ್ತು ಇಲಾಖೆಯ ಉನ್ನತ ಅಧಿಕಾರಿಗಳಿಗೆ ಆಭಾರಿಯಾಗಿದ್ದೇನೆ. ಈ ಪಠ್ಯಪುಸ್ತಕವನ್ನು ನಮ್ಮ ರಾಜ್ಯದಲ್ಲಿ ಜಾರಿಗೆ ತರಲು ಸಕಾಲದಲ್ಲಿ ಅನುಮತಿ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಯ ಪ್ರಕಾಶನ ವಿಭಾಗ ಹಾಗೂ ಎನ್.ಸಿ.ಇ.ಆರ್.ಟಿ ಸಂಸ್ಥೆ ಎಲ್ಲ ಅಧಿಕಾರಿ, ಸಿಬ್ಬಂದಿಗಳಿಗೆ ಇಲಾಖೆ ತನ್ನ ಹೃತ್ಪೂರ್ವಕ ಕೃತಜ್ಞತೆಗಳನ್ನು ಅರ್ಪಿಸುತ್ತದೆ.

ರಾಜ್ಯದಲ್ಲಿ, ಈ ಪುಸ್ತಕವನ್ನು ಕನ್ನಡ, ಮರಾಠಿ, ತೆಲುಗು ಮತ್ತು ತಮಿಳು ಮಾಧ್ಯಮಗಳಿಗೆ ಭಾಷಾಂತರಿಸಿದ ಎಲ್ಲ ಸಂಪನ್ಮೂಲ ವ್ಯಕ್ತಿಗಳಿಗೆ, ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜನೆ ಮಾಡಿದ ಕಾರ್ಯಕ್ರಮಾಧಿಕಾರಿಗೆ, ಸುಂದರವಾಗಿ ಡಿಟಿಪಿ ಕಾರ್ಯವನ್ನು ನಿರ್ವಹಿಸಿರುವ ಡಿಟಿಪಿ ಆಪರೇಟರ್ ಗಳು ಹಾಗೂ ಸಂಸ್ಥೆಗೆ, ಪುಸ್ತಕವನ್ನು ಅಚ್ಚುಕಟ್ಟಾಗಿ ಮುದ್ರಿಸಿ ವಿತರಿಸಿರುವ ಮುದ್ರಕರುಗಳಿಗೆ ಈ ಸಂದರ್ಭದಲ್ಲಿ ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘವು ಹೃತ್ಪೂರ್ವಕ ಕೃತಜ್ಞತೆಗಳನ್ನು ಅರ್ಪಿಸುತ್ತದೆ.

**ಎನ್. ಮಂಜುಶ್ರೀ. ಭಾ.ಆ.ಸೇ.**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು.

©KTBS NOT TO BE REPUBLISHED

# ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ** : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

## ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಎಸ್. ದೇವೇಂದ್ರ** : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ. ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

**ಸದಸ್ಯರು**

**ಶ್ರೀ ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

**ಶ್ರೀ ಡಿ. ಭುವನಾನಂದ** : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು** : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು** : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

**ಶ್ರೀ ಈಶ್ವರಪ್ಪ** : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ** : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

**ಶ್ರೀ ಎ. ಶ್ರೀನಿವಾಸ** : ನಿವೃತ್ತ ತೆಲುಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

## ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

**ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ** : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

**ಶ್ರೀ ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು** : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

**ಶ್ರೀ ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

**ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:**

**ಶ್ರೀ ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ,** : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ ಎಂ. ಡಿ. ಉಷಾ,** : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ),ಬೆಂಗಳೂರು.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:**

**ಶ್ರೀ ಶಂಕರೇ ಗೌಡ. ಎಲ್** : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

© KTBS NOT TO BE REPUBLISHED

# పసిడి తెలుగు

## విషయ సూచిక

I1X2X7


| క్ర.సం. | పాఠం పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| 1. | సామెతలు | 1 |
| 2. | శ్రవణకుమారుడు | 7 |
| 3. | ఆవు - పులి | 11 |
| 4. | నీతి పద్యాలు | 16 |
| 5. | దేశభక్తి | 22 |
| 6. | కావేరి నది | 27 |
| 7. | దురాశ దుఃఖానికి చేటు | 32 |
| 8. | గుత్తొంకాయ | 37 |
| 9. | జిత్తులుమారి నక్క | 41 |
| 10. | మన మైసూరు | 47 |


@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 1

# సామెతలు



అనగనగా ఒక చెట్టు
ఎంత చెట్టు కంతగాలి



చెట్టు పై ఓ పిట్ట
పిట్ట కొంచెం కూత ఘనం

చెట్టుకింద మాయగాడు
మంత్రాలకు చింతకాయలు
రాలుతాయా!

@KTBS
NOT TO BE REPUBLISHED



మాయగాడి వెంటపిల్లి
పిల్లిని చంకన పెట్టుకొని పెళ్ళికి వెళ్ళినట్టు



పిల్లి కన్ను ఎలుకమీద
పిల్లికి చెలగాటం
ఎలుకకి ప్రాణసంకటం



ఎలుక చేతిలో బూరె
తన్నితే బూరెల గంపలో పడ్డట్టు



బూరె రుచి తెలుసా?
తినబోతూ రుచి అడగనేల!

## అభ్యాసాలు

**1. కొత్త పదాలు:**

చెట్టు, పిట్ట, కూత, ఘనం, మంత్రాలు, చింతకాయలు, మాయగాడు, పిల్లి, పెళ్ళి, చెలగాటం, ప్రాణసంకటం, బూరె, రుచి

**2. కఠిన పదాలకు అర్థాలు:**

ఘనం = ఎక్కువ

చెలగాటం = ఆట

సంకటం = కష్టం

**3. జతపరచండి : (ఉపాధ్యాయుల సహాయంతో)**

| | |
|---|---|
| దూరపుకొండలు | కూటికొరకే |
| సంతోషమే | పొందులాభం |
| కోటివిద్యలు | నునుపు |
| పోరునష్టం | సగం బలం |

**4. కింద ఇవ్వబడిన పదాల ఆధారంగా సామెతలను చెప్పండి: (ఉపాధ్యాయుల సహాయంతో)**

1. పిట్ట - కూత ..............
2. కాకి - ముద్దు ..............
3. గోరంత - కొండంత ..............
4. పువ్వు - పరిమళం ..............
5. ఇంట - రచ్చ ..............

©KTBS NOT TO BE REPUBLISHED

**5. ఖాళీలను సరైన పదాలతో నింపండి:**

1. ఎంత...................కు అంతగాలి
2. పిల్లి.....................ఉట్లు తెగుతాయా
3. ఉన్న ఊరు.................లాంటిది

**6. సామెతలను సరిచేసి రాయండి:**

1. పడ్డట్టు తన్నితే గంపలో బూరెల
2. ఘనం పిట్ట కూత కొంచెం
3. గాలి అంత చెట్టుకు ఎంత

**7. ఉపాధ్యాయులను, పెద్దలను అడిగి మరికొన్ని సామెతలను సేకరించండి.**

**8. చిత్రం ఆధారంతో సామెతలు రాయండి.**

@KTES NOT TO BE REPUBLISHED

*ఉదా:*  కి  కుట్టినట్టు.

దొంగకి తేలు కుట్టినట్టు.

1.  కాటుకు  దెబ్బ.

2. కొనేది  కొసరేది 

3. గోరంత  ,  అంత వెలుగు.

4. ఎంత  కు అంతగాలి.

5. నిండు  తొణకదు.

@KTBS
NOT TO BE REPUBLISHED

**9. ఒత్తు పదాలు రాయండి.**

| | | |
|---|---|---|
| క | ్క | అక్క, |
| గ | ్గ | మొగ్గ, |
| ట | ్ట | తట్ట, |
| డ | ్డ | గడ్డ, |
| త | ్త | అత్త, |
| ద | ్ద | అద్దము, |
| న | ్న | అన్న, |
| ప | ్ప | కప్ప, |
| బ | ్బ | దిబ్బ, |
| మ | ్మ | అమ్మ, |

**10. కింది పదపటం ఆధారంగా సొంత వాక్యాలు రాయండి.**




***ఉదా:*** సింహం గుహలో నివసిస్తుంది.

1. ....................................................................................

2. ....................................................................................

3. ....................................................................................

4. ....................................................................................

5. ....................................................................................

6. ....................................................................................

7. ....................................................................................

✽✽✽✽✽

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం - 2

E7Z1Q8

# శ్రవణ కుమారుడు

పూర్వం కోసల దేశాన్ని దశరథ మహారాజు పరిపాలించేవాడు. ఆ దేశంలో వృద్ధ దంపతులుండేవారు. వారు గుడ్డివారు. వారికి ఒక కుమారుడు. అతని పేరు శ్రవణుడు. అతడు తల్లిదండ్రుల పట్ల ఎంతో ప్రేమ, భక్తి కలవాడు. కళ్ళులేని తల్లి దండ్రులకు ప్రేమతో సేవలు చేసేవాడు, ఎన్నడూ విసుగు చెందేవాడు కాదు.

ఒకసారి అతని తల్లిదండ్రులు తీర్థయాత్రలు చేయాలని అనుకొన్నారు. వారి కోరికను శ్రవణుడికి తెలియ జేశారు. వెంటనే శ్రవణుడు ఒక కావడిలో వారిని కూర్చోబెట్టాడు. ఆ కావడిని భుజాన ఎత్తుకొని తీర్థయాత్రలకు బయలుదేరాడు.



తల్లి దండ్రులను ఎన్నో పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్ళి, ఒక అడవిమార్గంలో వెళ్ళుతూ వుండగా వారికి దాహం వేసింది. శ్రవణుడు ఒక కుండ తీసుకొని నీటికోసం నదికి వెళ్ళాడు. కుండను నీటిలో ముంచుతుండగా బుడ బుడమని శబ్దం వచ్చింది. అదే సమయంలో వేటకు వచ్చిన దశరథుడు ఆ శబ్దం విని, నీళ్ళు తాగుతున్నది జంతువు అని భావించి బాణం వేశాడు. ఆ బాణం శ్రవణుడికి తగిలింది. అది చూసి దశరథుడు తన తొందర పాటుకు చాలా బాధపడ్డాడు.

©KTBS Not to be republished

శ్రవణకుమారుడు చనిపోతూ దశరథునితో "అయ్యా! ఈ దగ్గరలో, గుడ్డివారైన నా తల్లిదండ్రులు దాహంతో ఉన్నారు. వెంటనే ఈ నీరు వారికి అందించి వారి ప్రాణాలు కాపాడండి." అని చెప్పాడు. అంత బాధలో కూడా శ్రవణకుమారుడు తల్లిదండ్రుల ప్రాణాలను కాపాడమని కోరాడు. ఈవిధంగా తల్లిదండ్రుల సేవలో జీవితాన్ని గడిపిన శ్రవణకుమారుడిని మనం ఎన్నడూ మరువ కూడదు.

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు :**

| | |
|---|---|
| వృద్ధులు, | దంపతులు, |
| తల్లిదండ్రులు | తీర్థయాత్ర, |
| భక్తి | ప్రేమ, |
| కావడి, | మార్గం, |
| ప్రదేశం, | శబ్దం |
| జంతువు, | దాహం, |
| ప్రాణం, | జీవితం |

**2. కఠిన పదాలకు అర్థాలు :**

| | | |
|---|---|---|
| వృద్ధులు | = | ముసలివారు |
| దంపతులు | = | భార్యాభర్తలు |
| తల్లిదండ్రులు | = | అమ్మ నాన్నలు |
| మార్గం | = | దారి |
| శబ్దం | = | ధ్వని |
| దాహం | = | దప్పిక |

@KTBS NOT TO BE REPUBLISHED

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి:**

1. కోసల రాజ్యాన్ని ఎవరు పాలించేవారు?
2. శ్రవణుడు ఎలాంటి వాడు?
3. శ్రవణుడు తల్లిదండ్రులను తీర్థయాత్రలకు ఎలా తీసుకెళ్ళాడు?
4. వేటకు వచ్చిన దశరథుడు ఏమి చేశాడు?
5. శ్రవణుడు మరణిస్తూ దశరథున్ని ఏమని కోరాడు?

**4. ఖాళీలను సరైన పదాలతో నింపండి:**

1. కోసల దేశాన్ని................పరిపాలించేవాడు.
2. కావడిని భుజాన ఎత్తుకొని...............కు బయలు దేరాడు.
3. కుండను నీటిలో ముంచుతుండగా..................శబ్దం వచ్చింది.
4. గుడ్డివారైన నా తల్లిదండ్రులు..................తో ఉన్నారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**5. కింది పదాలను జతపరచండి:**

| అ | ఆ |
|---|---|
| జిలేబీలు | వింటాం |
| పుస్తకాలు | చూస్తాం |
| సంగీతం | తింటాం |
| ఆటలు | తొక్కుతాం |
| సినిమా | ఆడుతాం |
| సైకిల్ | చదువుతాం |

**6. సూచించినట్లు రాయండి:**

*ఉదా:* సీతా - రాములు

1. రాధా -
2. పార్వతీ -
3. లక్ష్మీ -

**7. కింది పదాలను సరిచేసి రాయండి:**

*ఉదా:* హా మ జు రా - మహారాజు

1. మా డు రు కు -
2. తీ ౖత ర్థ యా -
3. శ ద థు ర డు -
4. టు పా ర ద తొం -
5. వి తం జీ -

**8. కింది పదాలు వాడి సొంతవాక్యాలు రాయండి:**

తీర్థయాత్ర, విసుగు, కోరిక, వేట, తొందరపాటు

**9. వ్యతిరేక పదాలను రాయండి:**

ప్రేమ X

శబ్దం X

బాధ X

చావు X

జ్ఞాపకం X

✽✽✽✽✽

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 3

# ఆవు - పులి

కమలాపురం అనే గ్రామంలో కాంతయ్య అనే రైతు ఉండేవాడు. అతనికి ఒక ఆవు ఉండేది. ఆ ఆవు ఎంతో నిజాయితీ కలిగి ఉండేది.





ఒక రోజు ఆవు మేతకోసం అడవికి వెళ్ళింది. ఒంటరిగా మేత మేస్తోంది. అంతలో ఒక పులి ఆకలితో నకనక లాడుతూ ఆహారం కోసం అదే అడవికి వచ్చింది. ఆ పులి ఆవును చూడగానే ఆహా! మంచి ఆహారం లభించిందని సంతోషంతో ఆవు మీదకి దూకబోయింది. అప్పుడు ఆవు పులితో ''ఓ పులిరాజా! ఆగు, ఇంటి దగ్గర నాకొక బిడ్డ ఉంది. నీవు దయ తలచి నా మాటలు నమ్మితే నా బిడ్డకు పాలు ఇచ్చి వస్తాను. ఆ తరువాత సంతోషంగా నన్ను తిందువు గాని'' అని దీనంగా ప్రార్థించింది.



ఆవు మాటలు విని పులి నవ్వింది. ''నీ మాటలు నమ్మడానికి నేను వెర్రిదానను కాను'' అని కోపంగా అంది. అప్పుడు ఆవు ''నేను అబద్ధాలు పలికేదానను కాను. ఆడిన మాట తప్పను, తప్పక తిరిగి వస్తాను. ఏ నాటికైనా నాకు చావు తప్పదు కదా! ఆకలితో ఉన్న నీకు ఆహారం అవటం నాకు ఏంతో సంతోషం. కాని నా బాధను నీకు చెప్పుకొన్నాను. దయతో వింటావని నా ఆశ'' నా మాట నమ్ము. ఆవు చెప్పిన మాటలు విన్న పులి దయతలచి 'సరేవేళ్ళిరా' అన్నది. ఆవు ఆనందంగా ఇంటికి వెళ్ళింది. దూడకు కడుపు నిండా పాలు ఇచ్చింది. ''నాయనా! మంచితనంతో జీవించు. తోటివారితో కలిసి మెలిసి స్నేహంగా ఉండు. ఎప్పుడూ అబద్ధాలు చెప్పకు, మంచి పేరు తెచ్చుకో'' అని దూడకు బుద్ధులు చెప్పింది.

ఆ తర్వాత ఆవు పులి దగ్గరకు వచ్చింది. ఆవును చూసిన పులి ఆవు నిజాయితీకి ఆశ్చర్యపడింది. తన ప్రాణంకంటే ''ఇచ్చిన మాట ముఖ్యం'' అనుకొన్న ఈ ఆవు ఎంతో గొప్పది. దీనిని చంపితే నాకు మహాపాపం కలుగుతుంది, అని పులి తనలో తాను అనుకొంది. వెంటనే పులి ఆవుతో ''నీ నిజాయితీ నాకు నచ్చింది. ఇంటికి పోయి నీ దూడతో నీవు సుఖంగా జీవించు!'' అంది. ఆవు సంతోషంతో ఇంటికి వెళ్ళింది. ఆడిన మాట తప్పక పోవడంవల్ల ఆవు దూడతో సుఖంగా జీవించింది.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు:**

నిజాయితీ

ప్రార్థించు

వెర్రిదానను

సంతోషం

ఆశ్చర్యం

## 2. కఠిన పదాలకు అర్థాలు:

| | | | |
|---|---|---|---|
| 1. | గ్రామం | = | పల్లెటూరు |
| 2. | రైతు | = | వ్యవసాయదారుడు |
| 3. | ఒంటరిగా | = | ఒక్కటే |
| 4. | మెచ్చుకొనుట | = | పొగడుట |
| 5. | దీనంగా | = | జాలిగా |
| 6. | మిత్రులు | = | స్నేహితులు |
| 7. | సంతోషం | = | ఆనందం |

## 3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి:

1. కమలాపురంలో ఎవరు ఉన్నారు?
2. ఆవు మేతకోసం ఎక్కడికి వెళ్ళింది?
3. ఆవు పులితో ఏమన్నది?
4. ఆవు దూడకు చెప్పిన బుద్ధి మాట లేవి?
5. ఆవు నిజాయితీకి ఎవరు ఆశ్చర్యపడ్డారు?

## 4. కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి:

(పులి, ఆవు, తప్పే, నమ్ము, సుఖంగా.)

1. పులి అడవిలో...............ను చూసింది.
2. ఆవు మాటలు విని.............నవ్వింది.
3. నామాట............
4. నేను ఆడిన మాట................ దానిని కాదు.
5. ఆవు దూడతో..................జీవించింది.

©KTBS NOT TO BE REPUBLISHED

5. కింది వాటిని జతపరచండి:

| అ | ఆ |
|---|---|
| 1. కాంతయ్య | మేతకోసం |
| 2. ఆవు | పాలుతాగింది |
| 3. పులి | పాపం |
| 4. కడుపునిండా | రైతు |
| 5. చంపడం | నవ్వింది |

6. కింది వాటిలో ఏకవచన పదాలు ఇవ్వబడినవి, 'లు' అక్షరం చేర్చి బహువచన పదాలు రాయండి :

| ఏకవచనం | చేరేఅక్షరం | బహువచనం |
|---|---|---|
| 1. రైతు | లు | రైతులు |
| 2. ఆవు | | ........................ |
| 3. దూడ | | ........................ |
| 4. మాట | | ........................ |
| 5. కథ | | ........................ |
| 6. బిడ్డ | | ........................ |

@KTBS
NOT TO BE REPUBLISHED

**7. కింది పదాలను మీ సొంత మాటలలో రాయండి:**

***ఉదా:*** అడవి - ఆవు మేతకోసం అడవికి వెళ్ళింది.

1. నకనక

2. నవ్వింది

3. సంతోషం

4. కలసి మెలసి

**8. గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి:**

1. ఆవు, దూడ, పులి, రైతు.

2. జాలిగా, దీనంగా, కరుణగా, ఆవు.

@KTBS
NOT TO BE REPUBLISHED

✻✻✻✻✻

పాఠం - 4

# నీతి పద్యాలు

ఆత్మశుద్ధిలేని ఆచారమదియేల?
భాండశుద్ధిలేని పాకమేల?
చిత్తశుద్ధిలేని శివ పూజలేలరా?
విశ్వదాభిరామ వినురవేమ?



ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు
చూడచూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ!

మేడి పండు చూడ మేలిమైయుండు
పొట్ట విప్పి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింకమీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ!

NOT TO BE REPUBLISHED

చీమలు పెట్టిన పుట్టలు
పాముల కిరవైనయట్లు పామరుడు దగన్
హేమంబు గూడబెట్టిన
భూమీశుల పాలు జేరు భువిలో సుమతీ!

తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

పుత్రోత్సాహము తండ్రికి
పుత్రుడు జన్మించినపుడె పుట్టదు, జనులా
పుత్రుని గనుగొని పొగడగ
పుత్రోత్సాహంబు నాడు పొందు సుమతీ!

(పై పద్యాల్లో 1, 2, 3, వేమన పద్యాలు. 3, 4, 5 బద్దెన రాసిన సుమతీ శతకం లోనివి)

@KTBS NOT TO BE REPUBLISHED

## - తాత్పర్యాలు -

1. మనస్సు పరిశుద్ధిలేని ఆచారం నిరర్థకం. పాత్ర శుభ్రతలేని వంట నిరర్థకం. అట్లే మనస్సు లగ్నము చేయని శివపూజ వ్యర్థం. కావున ఆచారం, పాత్ర, మనస్సు మొదలగు వాటికి పరిశుభ్రత ముఖ్యం.

2. ఉప్పు, కర్పూరం చూడటానికి ఒకే విధంగా ఉంటాయి. కాని వాటి రుచులు వేరుగా ఉంటాయి. అదేవిధంగా పురుషులలో పుణ్యాత్ములు వేరుగా ఉంటారు.

3. మేడిపండు పైకి నిగనిగ లాడుతూ కన్పించినా, దానిని విడదీసి చూస్తే పొట్టలోపల పురుగులు ఉంటాయి. అట్లే పిరికివాడు పైకి ధైర్యంగా ఉన్నట్లు కన్పించినా, లోపల అధైర్యంతో, భయంతో ఉంటాడు.

4. చీమలు పెట్టినటువంటి పుట్టలు పాములకు నివాసమైనట్లు తెలివిలేనివాడు కూడబెట్టిన బంగారమంతా రాజుల వశమైపోతుంది.

5. తన కోపమె తనను శత్రువువలె బాధిస్తుంది. తన శాంతమే తనను రక్షిస్తుంది. తన దయయే తనకు చుట్టంలా సహాయపడుతుంది. తన ఆనందమే తనకు ఇంద్రలోక సౌఖ్యమిస్తుంది. తన దుఃఖమే తనకు నరకమవుతుంది.

6. తండ్రికి కుమారుడు పుట్టగానే సంతోషం కలుగదు. ప్రజలు ఆ కుమారుని చూచి మెచ్చిన రోజుననే సంతోషం కలుగుతుంది.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**1. కింది పదాలు గట్టిగా చదవండి:**

| | | | |
|---|---|---|---|
| ఆత్మశుద్ధి | ఆచారం | చిత్తశుద్ధి | శివపూజ |
| రుచులు | మేడిపండు | పొట్ట | పురుగులు |
| పుట్టలు | పాములు | పామరుడు | హేమంబు |
| కోపం | శాంతం | స్వర్గం | నరకం |
| పుత్రోత్సాహం | రక్ష | | |

**2. కఠిన పదాలకు అర్థాలు:**

| | | |
|---|---|---|
| ఆత్మ = మనస్సు | భాండం = పాత్ర | మేలిమి = నిగనిగ |
| మది = గుండె | పామరుడు = అజ్ఞాని | తగన్ = ఒప్పునట్లు |
| హేమంబు = బంగారం | భూమీశులు = పాలకులు | దయ = కరుణ |
| స్వర్గము = ఇంద్రలోకం | తథ్యం = నిజం | |

జన్మించినప్పుడు = పుట్టినప్పుడు.

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, రాయండి:**

1. ఎటువంటి ఆచారం నిరర్థకం?

జ: ..........................................................................................

2. వేటి రుచులు వేరుగా ఉంటాయి?

జ: ..........................................................................................

3. పిరికివాడు ఎలా ఉంటాడు?

జ: ..........................................................................................

4. అజ్ఞానుడు కూడబెట్టిన బంగారం ఏమవుతుంది?

జ: ..........................................................................................

5. తన కోపము తనను ఏమి చేస్తుంది?

జ: ..........................................................................................

6. తండ్రికి సంతోషం ఎప్పుడు కలుగుతుంది?

జ: ..........................................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

**4. సూచించినట్లు వ్యతిరేక పదాలు రాయండి:**

*మాదిరి* : పగలు X రాత్రి

నరకం X

పుణ్యం X

కోపం X

శత్రువు X

5. సూచించినట్లు బహువచనాలు రాయండి:

మాదిరి: కలం + లు కలాలు

కావ్యం + లు ......................

నేరం + లు ......................

పుణ్యం + లు ......................

6. జతపరచండి:

| అ | ఆ |
|---|---|
| 1. చిత్తశుద్ధిలేని | పుణ్య పురుషులు వేరయా |
| 2. పురుషులందు | తండ్రికి |
| 3. పిరికివాని మది | శివపూజ లేలరా? |
| 4. పుత్రోత్సాహము | బింకము |

@KTBS
NOT TO BE REPUBLISHED

7. కింది పదాలను మీ సొంత మాటలలో రాయండి:

1. ఆచారం : ......................................................................................
2. రుచి : ......................................................................................
3. పుణ్యం : ......................................................................................
4. బంగారం : ......................................................................................
5. శాంతం : ......................................................................................
6. దుఃఖం : ......................................................................................

**8. కింది పద్యాల ఖాళీలు పూరించండి:**

1. ఉప్పు ....................................

...............................................

...............................................

.............................వినుర వేమ!

2. తన కోపమె .............................

...............................................

...............................................

.....................తథ్యము సుమతీ!

**9. ఈ పాఠంలోని పద్యాలన్నీ కంఠస్థం చేయండి:**

**10. వాడుకలో ఉన్న మరికొన్ని నీతి పద్యాలు సేకరించి కంఠస్థం చేయండి:**

* * * * *

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం - 5

# దేశభక్తి

గురజాడ అప్పారావు -

T8Y9K3



@KTBS NOT TO BE REPUBLISHED

1. దేశమును ప్రేమించుమన్నా
మంచియన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టి
గట్టిమేల్ తలపెట్టవోయ్! || దేశమును ||

2. సొంతలాభం కొంతమానుక
పొరుగువారికి తోడుపడవోయ్
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్! || దేశమును ||

3. దేశాభిమానం నాకుకద్దని
వట్టిగొప్పలు చెప్పుకోకోయి
పూనియేదైనను వొకమేల్
కూరి జనులకు చూపవోయ్! ||దేశమును||

4. చెట్టపట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడువవలెనోయ్
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయ్! ||దేశమును||

NOT TO BE REPUBLISHED
©KTBS

**భావం:**

1. అందరూ దేశాన్ని ప్రేమించాలి. మంచితనంతో మెలగాలి. అనవసరమైన మాటల్ని కట్టిపెట్టి, మేలుకూర్చే పనులు చేయాలి.

2. తన లాభమే చూసుకోకుండా, ఇతరులకు సహాయపడాలి. దేశమంటే భూభాగం మాత్రమే కాదు. మనుషులతో కూడినట్టిది అని గ్రహించాలి.

3. దేశం పట్ల ప్రేమ నాకు ఉందని కేవలం గొప్పలు చెప్పుకోకుండా, ప్రయత్నించి ఒక మంచి పని చేసి ప్రజలకు చూపాలి.

4. దేశంలోని జనం అంతా ఐక్యమత్యంతో ఉండాలి. అన్ని జాతులు, మతాల వారు అన్నదమ్ముల వలె కలసి మెలసి ఉండాలి.

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు:**

వొట్టిమాటలు, గట్టిమేల్, కొంతమానుక, దేశాభిమానం, చెప్పుకోయ్, చూపవోయ్, చెట్టాపట్టాల్, దేశస్థులంతా, అన్నదమ్ములు, మతము

**2. కఠిన పదాలకు అర్థాలు:**

పొరుగు = ప్రక్క; తోడుపడుట = సహాయపడుట;

అభిమానం = ప్రేమ; పూని = పట్టుదల

**3. కింది ప్రశ్నలకు ఒకవాక్యంలో సమాధానాలు రాయండి:**

1. ఎటువంటి మాటలు కట్టి పెట్టాలి?

జ: ..........................................................................................

2. సొంతలాభం కొంతమాని ఏం చెయ్యాలి?

జ: ..........................................................................................

3. దేశమంటే ఏమిటి?

జ: ..........................................................................................

4. దేశాభిమానం కలదని ఏమి చెప్పుకోకూడదు?

జ: ..........................................................................................

5. జాతులు, మతాలు ఏ విధంగా మెలగాలి?

జ: ..........................................................................................

**4. కింది ప్రశ్నలకు రెండు / మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. పొరుగువారికి ఎలా తోడ్పడాలి?

2. దేశంలోని వారంతా ఎలా ఉండాలి?

@KTBS NOT TO BE REPUBLISHED

5. కింది ఖాళీలను పూరించండి.

1. గట్టిమేల్ ..................
2. దేశమును ..................
3. మంచియన్నది ..................
4. వొట్టిగొప్పలు ..................
5. అన్నదమ్ములవలె జాతులు, ..................మెలగవలెనోయ్.

6. జతపరచండి.

| | అ | ఆ |
|---|---|---|
| 1 | వొట్టిమాటలు | కొంతమానుక |
| 2. | సొంతలాభం | మట్టికాదోయ్ |
| 3. | దేశమంటే | పట్టుకుని |
| 4. | చెట్టపట్టాల్ | కట్టి పెట్టోయ్ |

7. చదరాల్లో ఉన్న పదం ఏది?

చదరానికి పైన ఉన్న అక్షరాలను చూడండి. గళ్ళలో ఆ అక్షరాలను మాత్రం కొట్టివేయండి. మిగిలిన అక్షరాలను ఉపయోగించి ఒక పదాన్ని రాయండి.

ట, ఉ, క

| | | |
|---|---|---|
| ~~ట~~ | ~~ఉ~~ | ~~క~~ |
| దే | ~~ట~~ | ~~ఉ~~ |
| ~~ఉ~~ | ~~క~~ | శం |

దేశం

న, మ, ర

| | | |
|---|---|---|
| న | ర | భం |
| లా | మ | న |
| ర | న | ర |

________

బ, ల, వ

| | | |
|---|---|---|
| బ | ల | వ |
| వ | సొం | బ |
| ల | తం | ల |

________

చ, క, ట

| | | |
|---|---|---|
| మ | క | ట |
| చ | ట | క |
| ట | చ | నం |

________

@KTBS NOT TO BE REPUBLISHED

8. కింది పదాలలోని అక్షరాలు తారుమారు అయ్యాయి. సరిచేసి రాయండి.

*ఉదా:* మునుదేశ — దేశమును

1. భంలా సొంత .............................
2. ప్పగొలు .............................
3. షులుమను .............................
4. ముతమ .............................

9. అ. ఉపాధ్యాయులు పిల్లలకు ఈ గేయాన్ని కంఠస్థం చేయించండి.

ఆ. దేశభక్తిని పెంపొందించే మరికొన్ని గేయాల్ని చెప్పించండి.

✽ ✽ ✽ ✽ ✽

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 6

# కావేరి నది

పిల్లలూ నేనెవరో మీకు తెలుసా? మీరందరూ మీ గురించి ఒకరికొకరితో చెప్పుకుంటారు. నా గురించి నేనే చెప్పుకుంటున్నాను. అందరూ సరదాగా వింటారు కదూ!

నేను ఒక నదిని. కర్నాటక రాష్ట్రంలో ప్రవహించే ముఖ్యనదులలో నేను ప్రముఖమైనదానిని. నా పేరు కావేరినది. మన రాష్ట్రంలో నన్ను పుణ్యనదిగా పూజిస్తారు.

నేను కొడగు జిల్లాలోని తలకావేరి వద్ద జన్మించాను. అక్కడే నాకు ఒక పెద్ద కోనేరు వుంది. కొడగు ప్రజలు నా జలాన్ని పవిత్ర జలంగా స్వీకరిస్తారు. నేను కర్నాటక, తమిళనాడు ప్రజలకు త్రాగునీటిని అందిస్తాను. అంతేకాక కొన్ని వేల ఎకరాలలో పంటలు పండించడానికి ఉపయోగపడుతాను. నేను ప్రవహించే ప్రాంతాలలో వరి, రాగి, చెరుకు పంటలను రైతులు పండిస్తారు.



అందుకే నా నది నీరు వృథాకాకూడదు కదా! అందుకని అందరికి ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో శ్రీమోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు మైసూరు సమీపంలో ''కృష్ణరాజసాగర్'' అనే ఆనకట్టను కట్టించారు. ఇక్కడే అందమైన మైసూరు బృందావనాన్ని చూడవచ్చును. ఈ బృందావనంలో అనేక రకాల పూలచెట్లు వివిధరకాల మొక్కలు ఉన్నాయి. ఇవి

NOT TO BE REPUBLISHED

చూడటానికి చాలా అందంగా ఉంటాయి. బృందావనంలో రాత్రివేళల్లో దీపాలు, నర్తించే ఫౌంటైన్ దీపాలను చూస్తే మనస్సుకు ఎంతో ఆనందంగా ఉంటుంది.



కర్నాటక రాష్ట్రంలో మొట్టమొదటి జలవిద్యుత్ కేంద్రాన్ని శివనసముద్రం దగ్గర ఏర్పాటు చేశారు. ఇక్కడ నేను చాలా వేగంగా ప్రవహిస్తాను. అందుకే నన్ను విద్యుత్ తయారు చేయడానికి కూడ ఉపయోగిస్తారు. ఇలా నేను మీకందరికి ఎంతగానో ఉపయోగపడుతున్నాను.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు:**

సరదా, ప్రవేశించు, జీవనది, పుణ్యనది, పవిత్రజలం, కర్నాటక, రాష్ట్రం, తలకావేరి, స్వీకరిస్తారు, ప్రవహించు, వృథా, ఉద్దేశ్యంతో, విశ్వేశ్వరయ్య, కృష్ణరాజసాగర్, బృందావనం, ఆనకట్ట, జలవిద్యుత్, శివనసముద్రం, కేంద్రం

**2. కఠిన పదాలు:**

జీవనది = సంవత్సరం పొడవున ప్రవహించేనది;

జన్మించుట = పుట్టుట; రైతులు = వ్యవసాయదారులు;

ఆనకట్ట = ప్రవహించు నదికి అడ్డంగా కట్టిన గోడ.

బృందావనం = అందమైనతోట; సమీపం = దగ్గర

**3. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. మన రాష్ట్రంలోని జీవనది ఏది?

జ: ..........................................................................................

2. కావేరి నది జన్మస్థలం ఏది?

జ: ..........................................................................................

3. "కృష్ణరాజసాగర్" ఆనకట్టను ఎవరు కట్టించారు?

జ: ..........................................................................................

4. బృందావనం ఎక్కడ ఉంది?

జ: ..........................................................................................

5. కావేరి నది ఏయే రాష్ట్రాలలో ప్రవహిస్తుంది?

జ: ..........................................................................................

6. కర్నాటక రాష్ట్రంలో మొట్టమొదటి జలవిద్యుత్ కేంద్రం ఎక్కడ ఉంది?

జ: ..........................................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

4. ఖాళీలు పూరించండి.

1. కర్నాటక రాష్ట్రంలో నన్ను ...................గా పూజిస్తారు.

2. కావేరి నది ...................... జిల్లాలో పుట్టింది.

3. కృష్ణరాజసాగర్ ఆనకట్టను కట్టించిన వారు ......................

5. జతపరచండి.

| | అ | ఆ |
|---|---|---|
| 1. | కర్నాటక | కృష్ణరాజసాగర్ |
| 2. | కావేరి | పంటలు |
| 3. | బృందావనం | మైసూరు |
| 4. | రైతు | నది |
| 5. | ఆనకట్ట | రాష్ట్రం |

6. గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి.

1. వనం, తోట, బడి, మొక్కలు.

2. కర్నాటక, తమిళనాడు, మైసూరు, ఆంధ్రప్రదేశ్.

3. వరి, చెరుకు, రాగి, గోధుమ.

4. అడవి, కాలువ, చెరువు, కొలను.

7. కింది పదాలలో తేడాను గమనించండి.

| | |
|---|---|
| ప్రజలు | పజలు |
| ప్రాంతం | పాంతం |
| పంట | పంఠ |
| రైతు | రయితు |
| పిల్లలు | పిలలు |
| ముఖ్యం | ముక్యం |

@KTBS NOT TO BE REPUBLISHED

**8. కింది పదాలకు వచనాలను మార్చండి.**

***ఉదా:*** మొక్క మొక్కలు

1. చెట్టు
2. దీపం
3. పువ్వు
4. జిల్లా
5. సముద్రం

**9. కింది పదాలు చదవండి. మరికొన్ని పదాలు రాయండి.**

***ఉదా:*** అక్క, నక్క, రెక్క

1. బొమ్మ, ...................... , ......................
2. పెద్ద, ...................... , ......................
3. సజ్జ, ...................... , ......................

**10. ఉపాధ్యాయులకు సూచనలు:**

తుంగభద్రానది, కృష్ణానది, మరికొన్ని నదులను గురించి పిల్లలకు తెలియజేయండి.

✻✻✻✻✻

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 7

# దురాశ దుఃఖానికి చేటు

D6N4H2

వింధ్యపర్వతానికి దగ్గరలో ఉండే అడవిలో భీమయ్య అనే బోయవాడు ఉండేవాడు. అతను ప్రతిరోజూ అడవిలో చెట్లు నరికి, ముక్కలు చేసి, వాటిని అమ్ముకుంటూ జీవనం గడిపేవాడు.



అతడొకనాడు మంచిగంధపు చెట్టును నరుకుతుండగా ఆ చెట్టు కింద ఉన్న పుట్టలో నుండి ఒక పాము బయటకొచ్చింది.

"ఓ మానవుడా! ఈ చెట్టు నాకు ఆశ్రయం. దీనిని కూలదోయకు. ఈ చెట్టుని కొట్టి కట్టెలమ్మినంత మాత్రాన నీ పేదరికం శాశ్వతంగా పోదు కదా? నాతో స్నేహం చెయ్యి. నీ పేదరికం పోగొడతాను" అంది పాము.

"సరే" అన్నాడు భీమయ్య. చెట్టుని కొట్టే ప్రయత్నాన్ని మానుకున్నాడు. సర్పం అతనికొక మణినిచ్చింది. "దీనిని అమ్ముకో. నీకెంతో ధనం లభిస్తుంది నీకవసరమయినప్పుడు రా. నీకు మణులిస్తాను!" అని అతనిని పంపింది.

బోయవాడు రత్నము అమ్మిన సొమ్ముతో కొన్నాళ్ళు సుఖంగా గడిపి, మళ్ళీ పాము దగ్గరకొచ్చి రత్నం తీసుకొన్నాడు. అలా అస్తమానం పాము దగ్గరికి రావడం, మణులు తీసుకెళ్ళి అమ్ముకోవడమూ జరుగుతోంది.



కొన్నాళ్ళకి అతని బుర్రలోకి ఒక చెడు ఆలోచన వచ్చింది. ''ఈ పాము ఎప్పుడూ ఒక్క రత్నమే ఇస్తుంది. ఎన్ని సార్లని అడిగేది? దీనిని చంపి పుట్టనుత్రవ్వితే, అన్ని మణులూ ఒక్కసారే తీసుకోవచ్చు'' అనుకొని మోపెడు గడ్డి పుట్టలో కుక్కి నిప్పంటించగా ఆ పాము లోపలే మాడి చచ్చిపోయింది.

అతనాపుట్టని త్రవ్వాడు. కాని దానిలో ఒక్కమణి కూడా లేదు. అతనెంతో దుఃఖించాడు.

**నీతి** : ''దురాశ దుఃఖానికి చేటు''

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు.**

జీవనం, ఆశ్రయం, శాశ్వతం, సర్పం, మణులు

**2. కఠిన పదాలకు అర్థాలు.**

| | | | |
|---|---|---|---|
| 1. | వింధ్య పర్వతం | = | వింధ్య అనుపేరుగలిగిన ఎత్తైన కొండ |
| 2. | బోయవాడు | = | వేటగాడు |
| 3. | ఆశ్రయం | = | నీడ |
| 4. | ధనం | = | డబ్బు |
| 5. | నరకుట | = | ముక్కలు చేయుట |
| 6. | బుర్ర | = | తల |
| 7. | సర్పం | = | పాము |
| 8. | దురాశ | = | చెడ్డ కోరిక |

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. భీమయ్య ఎక్కడ ఉండేవాడు?

జ: ..........................................................................................

2. పుట్ట ఎక్కడ ఉంది?

జ: ..........................................................................................

3. బోయవాడు ఎవరితో స్నేహం చేశాడు?

జ: ..........................................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

4. భీమయ్యకు సర్పం ఏమి ఇచ్చింది?

జ: ..........................................................................................

5. పాము ఎలా చనిపోయింది?

జ: ..........................................................................................

6. బోయవాడు ఎందుకు దుఃఖించాడు?

జ: ..........................................................................................

**4. సరియైన పదాలతో ఖాళీలను నింపండి.**

(స్నేహం, చెడు, ఆశ్రయము, దుఃఖానికి, పాము)

1. చెట్టు నాకు ............. ఇచ్చింది.
2. నాతో ............... చెయ్యి.
3. బోయవానికి ఒక ............... ఆలోచన వచ్చింది.
4. దురాశ ................ చేటు.
5. ............... పుట్టలోపల మాడి పోయింది.

**5. కింది పదాలు చివర "లు" రాసి చదవండి.**

***ఉదా:*** పాము    పాములు

1. పుట్ట
2. కథ
3. గద్ద
4. గోరింక

© KTBS NOT TO BE REPUBLISHED

**6. కింది పదాలను సొంత వాక్యాలలో రాయండి.**

1. స్నేహము
2. ఆశ్రయము
3. రత్నము
4. ఆలోచన

**7. కింది గడులలోనున్న అక్షరాలను పదాలుగా కూర్చండి.**

| | | | |
|---|---|---|---|
| ఆ | ద | రి | డు |
| పే | శ్ర | వు | కం |
| బో | న | య | డు |
| మా | య | వా | ము |

పే ......................

ఆ ......................

మా ......................

బో ......................

✾✾✾✾✾

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం - 8

# గుత్తొంకాయ

W6J6G6

*జానపద గీతం -*

గుత్తొంకాయ్ కూరోయ్ బావా!
కోరి వండినానోయ్ బావా!
కూరలోపలా నా వలపంతా!
కూరి పెట్టినానోయ్ బావా!
కోరికతో తినవోయ్ బావా!



తియ్యని పాయసమోయ్ బావా!
తీరుగ వండానోయ్ బావా!
పాయసమ్ములో నా ప్రేమనియేటి!
పాలుబోసినానోయ్ బావా!
బాగని మెచ్చాలోయ్ బావా!

©KTBS
NOT TO BE REPUBLISHED



కమ్మని పూరీలోయ్ బావా!
కరకర వేసానోయ్ బావా!
కరకర వేగిన పూరీలతో నా!
కాంక్ష వేసినానోయ్ బావా!
కనికరించి తినవోయ్ బావా!

వెన్నెల ఇదుగోనోయ్ బావా!
కన్నుల కింపానోయ్ బావా!
వెన్నెలలో నా కన్నె వలపనే!
వెన్నగలిపినానోయ్ బావా!
వేగంగా రావోయ్ బావా!

పువ్వుల సెజ్జిదిగో మల్లే!
పువ్వులు బరిచిందోయ్ బావా!
పువ్వులలో నా యవ్వనమంతా!
పొదివి పెట్టినానోయ్ బావా!
పదవోయ్ పవళింతాం బావా!

## అభ్యాసాలు

**1. కింది పదాలు గట్టిగా చదవండి.**

| | | |
|---|---|---|
| గుత్తొంకాయ | కూర | వలపు |
| పాయసం | తీరుగ | కమ్మని |
| పూరీలు | కాంక్ష | వెన్నెల |
| పువ్వులు | యవ్వనం | పొదివి |

**2. కఠిన పదాలకు అర్థాలు.**

తీరుగా = పద్ధతిగా; ప్రేమ = అభిమానం; కాంక్ష = కోరిక;
వెన్నెల = చంద్రుని వెలుగు; యవ్వనం = యుక్తవయస్సు

NOT TO BE REPUBLISHED @KTBS

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, రాయండి.**

1. కూరలోపల ఏమి పెట్టింది?

జ: ...................................................................................

2. పాయసంలో ఏమి పాలు పోసింది?

జ: ...................................................................................

3. వేటికి ఇంపు అవును?

జ: ..........................................................................................

4. వేటిలో యవ్వనం పొదివి పెట్టింది?

జ: ..........................................................................................

5. కన్నె వలపులో ఏమి కలిపింది?

జ: ..........................................................................................

4. కింది ఖాళీలు పూరించండి.

1. కోరికతో .................బావా!

2. పాలు ...................బావా!

3. కనికరించి .............బావా!

4. వేగంగా .................బావా!

5. పదవోయ్ ..............బావా!

@KTBS
NOT TO BE REPUBLISHED

5. జతపరచండి.

| | అ | ఆ |
|---|---|---|
| 1. | కూరలోపల | వేసానోయ్ |
| 2. | తీరుగ | బరిచిందోయ్ |
| 3. | కరకర | ఇంపౌనోయ్ |
| 4. | కన్నులకు | పెట్టినానోయ్ |
| 5. | పువ్వులు | వండానోయ్ |
| 6. | పొదివి | నా వలపంతా |

**6. గేయంలో వదలిన ఖాళీలను పూరించండి.**

1. కూరలోపల నా వలపంతా

   ..............................................................................................

2. పాయసమ్ములో నా ప్రేమనియేటి

   ..............................................................................................

3. కరకర వేగిన పూరీలతో నా

   ..............................................................................................

4. వెన్నెలలో నా కన్నె వలపనే

   ..............................................................................................

5. పువ్వులలో నా యవ్వనమంతా

   ..............................................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

**7. కింది పదాలను మీ సొంత మాటలలో రాయండి.**

1. కూర :- ...................................
2. పాయసం :- ...................................
3. కరకర :- ...................................
4. వెన్నెల :- ...................................
5. పువ్వులు :- ...................................

**8. విద్యార్థులకు సూచన, వాడుకలో ఉన్న మరికొన్ని జానపద గేయాలు సేకరించి కంఠస్థం చేయండి.**

✽ ✽ ✽ ✽ ✽

పాఠం - 9

C2B8C1

# జిత్తులు మారి నక్క

*ఒక అడవిలో చాలా కుందేళ్ళు, ఒక నక్క ఉండేవి. టక్కరి నక్కకు కుందేళ్ళను తినాలని ఆశపుట్టింది. శ్రమపడకుండా కుందేళ్ళని భక్షించాలని ఉపాయం ఆలోచించి, కుందేళ్ళ దగ్గరకు వెళ్ళి సూర్యుడి కెదురుగా ఒంటిపాదం మీద నిలబడి సూర్య నమస్కారం మొదలు పెట్టింది.*

కుందేళ్ళ నాయకుడు : నక్కను చూసి చాలామంచిదిలా ఉందనుకొని కొద్ది దూరంలో నిలబడి "స్వామీ! మీ పేరేమిటి?" అని అడిగాడు.

నక్క : "ధర్మరాజు" అని చెప్పింది.

© KTBS
NOT TO BE REPUBLISHED



కుందేళ్ళ నాయకుడు : నాలుగు కాళ్ళు ఉన్నాయి కదా! ఒంటికాలు మీద నిలబడ్డారేం?

నక్క : "నాలుగు కాళ్ళూ ఊనితే భూమికి బరువు ఎక్కువై శ్రమ అవుతుందని"

కుందేళ్ళ
నాయకుడు : "నోరు తెరిచే ఉంచారేం"

నక్క : నేనేమీ తినను కేవలం వాయువును మాత్రమే స్వీకరిస్తాను.

కుందేళ్ళ
నాయకుడు : సూర్యునికెదురుగా నిలబడ్డారే, ఎండ బాధించడం లేదా?

నక్క : సూర్య నమస్కారాలు చేస్తున్నాను.

కుందేళ్ళ
నాయకుడు : నక్క మాటలునమ్మి, అది ధర్మాత్మురాలూ, పుణ్యాత్మురాలుగా భావించి నిత్యం సూర్యోదయం, సూర్యాస్తమయం వేళలో తాను నమస్కరించడంతోపాటు మిగతా కుందేళ్ళను కూడా ఆ నక్కకు నమస్కరించమని ఆదేశించింది.

నక్క : తనకు నమస్కరించి వెనక్కి వెళ్ళిపోతున్న కుందేళ్ళ గుంపులోని చివరి కుందేలును పట్టుకొని నక్క చంపి తినేసేది.

కుందేళ్ళ
గుంపు : గతంలో మన గుంపు పెద్దదిగా ఉండేది. ప్రస్తుతం చాలా తగ్గిపోయింది. కారణమేంటి అని కుందేళ్ళు చర్చించుకున్నాయి.

కుందేళ్ళ
నాయకుడు : నేను కారణం కనుక్కుంటాను. మీరు నిర్భయంగా ఉండండి. సన్నగా ఉన్న నక్క ఎందుకింత లావెక్కిందని మనస్సులో అనుమానం కల్గి, మరుసటి రోజు గుంపులోనికి రాకుండా, కొంతదూరంలో దాక్కొని, నక్క గుంపులోని చివరి కుందేలును తినేయడం చూసింది.

@KTBS NOT TO BE REPUBLISHED



కుందేళ్ళ
నాయకుడు : నక్క బావా! నీ వ్రతం ముగిసిందా! ఇతరులను భక్షించడానికి వ్రతం అడ్డుపెట్టుకుంటున్నావా? ఉండు నీ భరతం పడతాం! మిత్రులారా! నక్కపై దండెత్తండి.

నక్క : అయ్యో బాబోయ్ నా గురించి తెలిసిపోయింది? ఇకమీదట తన జిత్తులు చెల్లవనుకుని ప్రాణాలు కాపాడుకోవడానికి ఊళ వేసుకుంటూ నక్క పారిపోయింది.



NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

**1. కొత్తపదాలు.**

కపటం, శ్రమ, ఉపాయం, ఆలోచించి, సూర్యుడు, సూర్య నమస్కారం, నాయకుడు, ధర్మరాజు, ధర్మాత్ముురాలు, పుణ్యాత్ముురాలు, సూర్యోదయం, అనుమానం.

**2. కఠిన పదాలకు అర్థాలు.**

1. నిర్భయం : భయం లేని
2. భక్షించుట : తినుట
3. అనుమానం : సందేహం

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. నక్క తన పేరు ఏమని చెప్పింది?

జ: ........................................................................................

2. నక్క ఎలా నిలబడింది?

జ: ........................................................................................

3. నక్క సూర్యునికెదురుగా నిలబడి ఏం చేస్తానన్నది?

జ: ........................................................................................

4. కుందేళ్ళనాయకుడు మిగతా కుందేళ్ళకు ఏం చేయమని చెప్పాడు?

జ: ........................................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

**4. ఖాళీలను పూరించండి.**

1. కేవలం.................మాత్రమే స్వీకరిస్తాను.
2. మిగతా కుందేళ్ళను కూడా................ఆదేశించింది.
3. ఇతరులను భక్షించడానికి.................అడ్డం పెట్టుకుంటున్నావా?

**5. కింది కొన్ని మాటలు పాఠంలో ఉన్నాయి. వాటిని గుర్తించి, కింద గీత గీయండి.**

అడవి.... శాంతం.... శ్రమ.... దూరం.... పడగ

గుంపు.... వ్రతం.... పెద్దదిగా.... ఎలుక.... ప్రాణాలు

**6. పదాలు ఉన్న అట్టలను కలిపి వాక్యాలను రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ***ఉదా:*** | అని | చెప్పింది | ధర్మరాజు | | ధర్మరాజు అని చెప్పింది. |
| 1. | ఉండేది | పెద్దదిగా | మనగుంపు | గతంలో | ................ |
| 2. | తినేసింది | చంపి | పట్టుకొని | కుందేలును | ................ |

**7. మీకు తెలిసిన కొన్ని అడవి జంతువుల పేర్లను రాయండి.**

1. .....................................   4. .....................................
2. .....................................   5. .....................................
3. .....................................   6. .....................................

@KTBS NOT TO BE REPUBLISHED

8. **కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

*మాదరి* : దూరం x దగ్గర

1. ఆశ x
2. పెద్దది x
3. ఉపాయం x
4. మిత్రులు x

9. **కింది జంతువులు మనకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో రాయండి.**

**ఉదా :** ఆవు <u>పాలు</u>

ఎద్దు ...................

కుక్క ...................

గొర్రె ...................

గుర్రం ...................

10. **రాయండి చూద్దాం.**

నేను కొన్ని గుడ్లను మింగాను. వాటి పై కొన్ని జంతువుల పేర్లు ఉన్నాయి. వాటి పేర్లను వెతికి రాయండి.




11. **ఉపాధ్యాయులకు సూచనలు.**

- పిల్లలకు పంచతంత్ర కథలు చెప్పండి.
- సంభాషణలను పిల్లలతో అభినయం చేయించండి.

✾ ✾ ✾ ✾ ✾

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 10

# మన మైసూరు

- జి. సుమలత. ఆర్. రెడ్డి

*సుమ ఇంటి ముందు పూదోటలో కూర్చొని ఆల్బం చూస్తూ ఉంది. ఇంతలో మల్లి, చందూ వచ్చారు.*

మల్లి : ఏయ్ సుమా! ఎక్కడికెళ్ళావే? వారం రోజులుగా కనిపించడం లేదే?



సుమ : ఓయ్! రావే... రా... మైసూరుకు వెళ్ళొచ్చాను.

చందూ : మాకు చెప్పకుండానే? దొంగా?

సుమ : అనుకోకుండా వెళ్ళాం! మా నాన్నతో బెంగుళూరుకు వెళ్ళాక, అక్కడి నుండి దగ్గరే కదా అని వెళ్ళాం!

చందూ : ఔనా!... అంత దగ్గరా?

సుమ : అవును! మూడు గంటల ప్రయాణం అంతే.

మల్లి : అదృష్టవంతురాలివి. అన్నీ చూసి ఉంటావు కదా?

సుమ : సమయం తక్కువైంది. అయినా అన్నీ చూసొచ్చాను. ఇదిగో! అవే ఫోటోలు చూడండి.

మల్లి : ఏమేం చూశావు!

సుమ : చాముండి కొండ వెళ్ళాం! దానిని కన్నడంలో 'చాముండి బెట్ట' అంటారు. కొండపైన చాముండేశ్వరీ దేవి ఆలయం ఉంది. ఆ ఆలయం చాలా శతాబ్దాలనుండే ఉందట. భలే ఉంది గుడి.

చందూ : ఓహో!

సుమ : ఆ కొండమీద ఓ పెద్ద రాక్షసుడి బొమ్మ కూడా ఉంది. మహిషాసురుడి బొమ్మ అది. ఇదిగో ఈ ఫోటో అదే.

మల్లి : అమ్మ బాబోయ్, భయమవుతుందే!

చందూ : ఇంకా ఏం చూశావు?

సుమ : కొండ మీద నుండి మైసూరు మొత్తం కనిపిస్తుంది. మైసూరు ప్యాలెస్ కూడా చిన్న బొమ్మలా కనిపిస్తుంది.

మల్లి : ఓహో? ఔనా! సరేగానీ, ప్యాలెస్ చూశావా?

సుమ : ఓ! బాగా చూశాను. భలే అందంగా ఉంది.

చందూ : ఫోటోలు తీసుకున్నారా?

సుమ : ఇదిగో!... ఈ ఫోటో అదే. చాలా పెద్ద భవనం. పండుగల రోజులలో విద్యుద్దీపాలతో అలంకరిస్తారు. అప్పుడు చూడాలి రాజభవనం అందం.

మల్లి : ఔనా?

© KTBS NOT TO BE REPUBLISHED



సుమ : ఇదిగో! లైట్లు వేసిన ప్యాలెస్ ఫోటో.

మల్లి మరియు
చందూ : ఓహ్! ఎంత అద్భుతంగా ఉందో?

సుమ : ఆ తర్వాత జూ చూశాను. ఇది మన దేశంలోని పెద్ద జంతు ప్రదర్శనశాలల్లో ప్రసిద్ధమైనది. రకరకాల జంతువులెన్నింటినో అక్కడ చూడగలం.

చందూ : అబ్బా! నాకూ చూడాలని ఉంది. ఇంకా ఏమేమి చూశావు?

సుమ : ఇంకా జయచామరాజేంద్ర ఆర్ట్ గ్యాలరీకి వెళ్ళాం.

మల్లి : ఏముంది అక్కడ?

సుమ : గొప్ప గొప్ప కళాఖండాలున్నాయి. రవివర్మ వేసిన చిత్రాలున్నాయి. తప్పకుండా చూసి తీరాలి.

చందూ : గుర్తు పెట్టుకుంటాం.

సుమ : ఆ తర్వాత బృందావన గార్డెన్స్ వెళ్ళాం.

చందూ : వోహ్... ఈ ఫోటో అదే కదా!.

సుమ : ఔను... ఎన్ని పూలమొక్కలో... రకరకాల పూలు ఎక్కడ చూసినా ఫౌంటెయిన్స్... ఎంత బాగుందో!

NOT TO BE REPUBLISHED © KTBS

మల్లి : ఈ ఫోటో ఏమిటి?

సుమ : ఇది సెయింట్ ఫెలోమినా చర్చి. చాలా పురాతనమైనది.

మల్లి : భలే ఉంది.

సుమ : ఇంకా చాలా ప్రదేశాలున్నాయి.

మల్లి మరియు
చందూ : ఇంక చాల్లేవే? వెళ్దాం పదా! బడికి టైం అవుతోంది.

అందరూ చక్కగా బడికి వెళ్ళారు.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**1. కింది పదాలు గట్టిగా చదవండి.**

మైసూరు, పూదోట, ఆల్బం, అదృష్టం, కొండ, ఆలయం, రాక్షసుడు, ప్యాలెస్, భవనం, పండుగ, అద్భుతం, గార్డెన్స్, ఫౌంటెయిన్, చర్చి, పురాతన, బడి

**2. కఠిన పదాలకు అర్థాలు.**

పూదోట = పూలతోట; టైం= సమయం; శతాబ్దం = వంద సంవత్సరాలు; ప్యాలెస్ = రాజభవనం; జూ = జంతు ప్రదర్శన శాల; గార్డెన్ = ఉద్యానవనం; ఫౌంటెయిన్ = నీటి బుగ్గ.

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పి రాయండి.**

1. సుమ ఎక్కడికి వెళ్ళి వచ్చింది?

జ: ..........................................................................................

2. సుమ ఏమేమి చూసింది?

జ: ..........................................................................................

3. పండుగ రోజులలో వేటితో అలంకరిస్తారు?

జ: ...............................................................................................

4. రకరకాల జంతువులను ఎక్కడ చూడవచ్చు?

జ: ...............................................................................................

5. ఫౌంటెయిన్స్ ఎక్కడ ఉన్నాయి?

జ: ...............................................................................................

6. జయచామ రాజేంద్ర ఆర్ట్ గ్యాలరీలో ఏమున్నాయి?

జ: ...............................................................................................

4. కింది ఖాళీలను పూరించండి.

1. చాముండి కొండను కన్నడంలో...........అంటారు.
2. కొండ మీద నుండి............మొత్తం కనిపిస్తుంది.
3. పండుగల రోజులలో..............అలంకరిస్తారు.
4. ఓహ్! ఎంత.............ఉందో!
5. ఇది................చర్చి చాలా పురాతనమైనది.

5. జతపరచండి.

| అ | ఆ |
|---|---|
| 1. లైట్లు వేసిన | ఆర్ట్ గ్యాలరీ |
| 2. చాముండి కొండ | ప్యాలెస్ ఫోటో |
| 3. జయచామరాజేంద్ర | మహిషాసురుడు |
| 4. రవివర్మ వేసిన | ఫౌంటెయిన్స్ |
| 5. ఎక్కడ చూసినా | చిత్రాలున్నాయి |

NOT TO BE REPUBLISHED @KTBS

6. **కింది పదాలను మీ సొంత మాటలలో రాయండి.**

1. అదృష్టం : ..............................................................
2. ఆలయం : ..............................................................
3. రాజభవనం : ..............................................................
4. అద్భుతం : ..............................................................
5. జూ : ..............................................................

7. **సూచించినట్లు రాయండి.**

***మాదరి:*** పైన x క్రింద

పెద్ద x

అందం x

ఇది x

అద్భుతం x

8. **సూచించినట్లు రాయండి.**

ఆలయం : ఆలయాలు

కొండ : .....................

గంట : .....................

బొమ్మ : .....................

దీపం : .....................

ఫోటో : .....................

9. **మీ ఉపాధ్యాయుల సహాయంతో మీరు వెళ్ళి వచ్చిన విహార యాత్ర గురించి రాయండి.**

❃ ❃ ❃ ❃ ❃

@KTBS NOT TO BE REPUBLISHED

@KTBS
NOT TO BE REPUBLISHED